www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం
04 జూన్ 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రెజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి.. రెయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003







# 18వ సీజన్.. నంబర్ జెర్సీ.. ఏళ్ల నిరీక్షణకు తెర..

## ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని కైవసం ఆర్సీబీ

- అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై ఉత్కంఠ విజయం
- బెంగళూరు నగరం మొత్తం హోరెత్తిన విజయోత్సవాలు, రోడ్లపైకి అభిమానులు
- కోహ్లీ 18 ఏళ్ల అంకితభావమే ఈ విజయానికి కారణమన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
- ఆర్సీబీ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- సంబరాల నేపథ్యంలో బెంగళూరులో కట్టుదిట్టమైన పోలీసు భద్రత

2లో

అహ్మదాబాద్ : 18వ సీజన్.. 18వ నంబర్ జెర్సీ.. 18 ఏళ్ల నిరీక్షణ.. ఈ సంఖ్యతో విరాట్ కోహ్లీకి విడదీయరాని బంధం ఉంది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అంటూ.. ఈ సీజన్‌లోనే ఎట్టకేలకు తాను అనుకున్నది సాధించాడు. ఇన్నేళ్లు ఎన్నో అవమానాలను తట్టుకుంటూ.. ఎప్పుడూ ఊరిస్తూ చివరికి చేజారే కప్పును ఈసారి ఒడిసిపట్టాడు. అభిమానుల ఆశలతో పాటు తన సుదీర్ఘ కలను నెరవేర్చుకున్నాడు.


















# 18 ఏళ్ల నిరీక్షణకు తెర..

**అహ్మదాబాద్‌లో :**
18వ సీజన్.. 18వ నంబర్ జెర్సీ.. 18 ఏళ్ల నిరీక్షణ.. ఈ సంఖ్యతో విరాట్ కోహ్లీకి విడదీయరాని బంధం ఉంది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అంటూ.. ఈ సీజన్‌లోనే ఎట్టకేలకు తాను అను కున్నది సాధించాడు. ఇన్నేళ్లు ఎన్నో అవమానాలను తట్టుకుంటూ.. ఎప్పుడూ ఊరిస్తూ చివరికి చేజారే కప్పును ఈసారి ఒడిసిపట్టాడు. అభిమానుల ఆశలతో పాటు తన సుదీర్ఘ కలను నెరవేర్చుకున్నాడు.

**ఆర్సీబీ అంటే విరాట్..**
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అంటే విరాట్ కోహ్లీ.. విరాట్ అంటే ఆర్సీబీ అనే స్థాయికి అతడి బ్రాండ్ చేరిందంటే జట్టులో ఎంత విలువైన ఆటగాడో అర్థం చేసుకోవచ్చు. ఆ జట్టు ప్రయాణంలో తొలి నుంచి ఉన్న ఏకైక ఆటగాడు అతడే. ఎన్నో ఏళ్లు ఆ జట్టుకు సారథ్యం వహించినప్పటికీ.. చిరస్మరణీయ విజయాలు అందించినప్పటికీ.. టైటిల్‌ను మాత్రం చేరుకోలేకపోయాడు. తనకంటే జూనియర్లు కప్పును ముద్దాడుతుంటే చూసి కుమిలిపోయాడు. ఇక ఇప్పుడు కాకపోతే మరెప్పుడు అని.. తనలో తానే ఆత్మవిశ్వసం నింపుకొని ముందుకుసాగాడు. ఈ 18వ సీజన్‌ను దూకుడుగా ప్రారంభించాడు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చాడు. చివరికి కప్పును చేతపట్టాడు.

**టన్నుల కొద్దీ పరుగులు..**
కోహ్లీ అంటే పరుగుల వీరుడు, రికార్డుల రారాజు. ఇప్పటి వరకూ ఆడిన అన్ని సీజన్లలో ఫలితాలు ఎలా ఉన్నా.. తాను మాత్రం జట్టుకు నిలకడగా పరుగులు అందిస్తూ ముందుకు సాగాడు. ఇప్పటి వరకూ 267 మ్యాచ్‌లు ఆడి 8,661 పరుగులు సాధించాడు. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కూడా అతడే. ఇక ఈ సీజన్‌లో మరోసారి తన సత్తా చాటాడు. దూకుడుగా ఆడుతూ.. అవసరమైనప్పుడు యాంకర్ రోల్ పోషిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఆడిన 15 మ్యాచ్‌ల్లో 657 పరుగులు చేసి తన పరుగుల దాహం తీరనిది అని నిరూపించుకున్నాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ఫైనల్‌లో కాస్త నెమ్మదిగా ఆడినప్పటికీ.. అది జట్టు అవసరాల మేరకే అన్న విషయాన్ని గుర్తించుకోవాలి. ఇక ఈ సీజన్‌లో కోహ్లీ ఏకంగా 8 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. అర్ధసెంచరీల పరంగా విరాటే టాప్‌లో ఉన్నాడు. వ్యక్తిగత 73 పరుగులు చేశారు.

**ఇలాంటి రోజు వస్తుందనుకోలేదు.. నాలాగే వారూ అర్హులే : విరాట్ కోహ్లీ**
అందుకే ఆ భావోద్వేగం.. ఫైనల్‌లో విజయం సాధించగానే విరాట్ మైదానంలో కుప్పకూలి భావోద్వేగానికి గురయ్యాడు. ఆ భావోద్వేగం వెనక ఎన్నో ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ ఉంది. అందుకే చిన్నపిల్లాడిలా కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఎప్పుడూ మైదానంలో దూకుడుగా ఉండే కోహ్లీని ఇలా చూసిన అభిమానులు.. నిజమైన హీరో అంటే కోహ్లీ అని అంటున్నారు.

**'తేదీ' కూడా ప్రత్యేకమే..**
ఇక కోహ్లీ కెరీర్‌లో 18వ నంబర్ మ్యాజిక్ కొనసాగుతోంది. ఐపీఎల్‌లో ఛాంపియన్స్‌గా నిలిచిన జూన్ 3 కూడా అతడి కెరీర్‌లో ఎంతో ప్రత్యకంగా నిలవనుంది. ఎందుకంటే ఈ తేదీ (03



.06.2025) లోని అన్ని అంకెలను కలిపినా.. చివరికి వచ్చేది '18'. అందుకేనేమో.. కోహ్లీకి, ఆ జట్టుకు ఈ సీజన్‌లో అన్నీ కలిసివచ్చాయని అభిమానులు అంటున్నారు. అంతర్జాతీయ క్రికెట్లో ఎన్నో సాధించిన కోహ్లీ.. ఇప్పుడు తన సుదీర్ఘ స్వప్నం అయిన ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడి తన కెరీర్‌లోని లోటును పూడ్చుకున్నాడు. ఎట్టకేలకు ఐపీఎల్ ట్రోఫీ విరాట్ ఖాతాలో చేరడంతో తన కెరీర్ పరిపూర్ణం అయ్యింది. ఈ విజయంతో ఆర్సీబీ అభిమానుల సంబరాలు కూడా అంబరాన్నంటాయి.

కలంజ్యోతి
బుధవారం 04.06.2025 General News




# పేదింటి కళ సాకరమైంది

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**

**కలంజ్యోతి, చెన్నారావుపేట** : ఇందిరమ్మ ఇల్లుతో పేదింటి కళ సాకారమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. మండలంలోని శంకరం తండా గ్రామంలో భూక్య బాలు కుటుంబానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేదవాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, హౌసింగ్ ఏఈ భవ్య మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసూధన్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమనాయక్, భూక్య సూర్యనాయక్, దరవత్ బుద్ధు, ప్రశాంత్, బానోత్ రమేష్, లచ్చు, మురహరి శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కబ్జాకు యత్నం

- స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు
- ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం



**కలంజ్యోతి, శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.








# 'నిర్మితి నేషనల్ సలోన్ -2025' గోల్డ్ మెడల్ గెలుచుకున్న శ్రీనివాస్

**కలంజ్యోతి, మల్యాల** : మండల కేంద్రానికి చెందిన జ్యోతి స్టూడియో ఫొటో గ్రాఫర్ మండల్లోజి శ్రీనివాస్ తీసిన 2 ఫొటోలకు 'నిర్మితి నేషనల్ సలోన్ 2025' తో 2 అవార్డులను గెలుచుకున్నాడు. ఖైరతాబాద్ గణేష్ శోభయాత్ర ఫోటోకు డిజి క్లబ్ మెడల్, రోటి మేకింగ్ ఫొటోకు ఎఫ్ఐపీ గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. ఇదివరకు ఎన్నో అవార్డులు వచ్చాయని, గోల్డ్ మెడల్ రావడం ఇదే ఫస్ట్ టైం అని శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొక్కుల నాగభూషణం, బోట్ల ప్రసాద్, గాజుల గోవర్ధన్, రాగుల రవీందర్, డబ్బు గోవర్ధన్, ఆయనను అభినందించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి : తహసీల్దార్

**కలంజ్యోతి, భీమదేవరపల్లి** : భీమదేవరపల్లి ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు ప్రజల సందేహ నివృత్తికి వేదికైంది. ఈ సదస్సుకు మండల తహసీల్దార్ అనిల్ అధ్యక్షత వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూ సమస్యలు, సంబంధిత అంశాలు, ఆదాయ, నివాస, రేషన్ కార్డుల సంబంధించిన సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ అనిల్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉన్నదన్నారు. అందరు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సేవలన్నీ పారదర్శకంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత విభాగాధికారులు అనేక అంశాలపై స్పష్టతనిచ్చి, కొన్నింటికి తక్షణమే పరిష్కారాలు సూచించారు. భూ స్థితిగతుల వివరాలు, ఆన్‌లైన్ సేవల వినియోగంపై అధికారులు ప్రజలకు అవగాహన కలిగించారు. గ్రామస్తులు ఈ సదస్సు ఏర్పాటు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.






# నిరుపేద వివాహానికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట** : మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన బంగారి మల్లేశం వివాహానికి కేతిరెడ్డి నవీన్ రెడ్డి రూ.10000 అందజేశారు. మల్లేశం వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేసినట్లు నవీన్ తెలిపారు. తనకు ఏ సాయం కావాలన్న అండగా ఉంటానని మాట ఇచ్చారు.



## స్నేహ సంఘాల పని తీరు భేష్

### స్నేహ సంఘాలను పర్యటించిన రాష్ట్ర డైరెక్టర్ల టీం..

**కలంజ్యోతి, చెన్నారావుపేట** : మండలంలో నడుస్తున్న స్నేహ బాలిక సంఘాల పనితీరును పరిశీలించడానికి రాష్ట్ర ప్రాజెక్టు టీం మంగళవారం చెన్నారావుపేట మండలంలో జల్లి గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో రాష్ట్ర జండర్ ప్రాజెక్టు డైరెక్టర్ జమున, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్స్ సరిత, లింగయ్యగౌడ్, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రేణుకాదేవి పర్యటించారు. స్నేహ సంఘాలు ఏర్పాటు చేసుకున్న అంశాలను, స్నేహ సంఘాల ద్వారా నేర్చు కున్న విషయాలను, పిల్లలకు ఉన్న అవగాహనను పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇదే కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులతో జండర్ టీం ద్వారా చేపట్టిన కార్యక్రమాలను రాష్ట్ర పర్యటన బృందం తెలుసుకుంది. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ స్నేహ టీం ద్వారా బాలికలు నేర్చుకున్న అంశాలు, జీవితంలో ఉపయోగపడే విధంగా ఉన్నాయని, విద్యతోపాటు, బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ, న్యూట్రిషన్, ఈ క్వాలిటీ, సెక్యూరిటీ, సేఫ్టీ ,మొదలగు అంశాలు ఇప్పటినుంచి తెలుసుకోవడం ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడమే కాకుండా, రాబోయే సమాజంలో కీలక భూమిక పోషించే నాయకులను తయారు చేసిన వారము అవుతామని జమున తెలియజేశారు. అడిషనల్ డీఆర్డీఓ రేణుక దేవి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వరంగల్ జిల్లాకు మాత్రమే స్నేహ సంఘాలు పైలట్ ప్రాజెక్టు గా చేపట్టే అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని వరంగల్ జిల్లా సిబ్బంది పూర్తి స్థాయిలో కష్టపడుతూ రాష్ట్ర ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయిలో ఇంప్లిమెంటేషన్ అయ్యే విధంగా ముందుకు నడిపించడంలో సిబ్బంది కృషి ప్రశంసనీయమని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు ముక్కెర ఈశ్వర్, సుధాకర్, అశోక్, సీసీ మంజుల, అస్మా, పర్వీన్, స్నేహ సంఘాల బాలికలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం

**కలంజ్యోతి , మల్యాల** : మండలంలోని రైతు వేదికనందు విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలానికి 30 వరి విత్తన కిట్లు (జేజీఎల్ 24423), 15 పెసర విత్తన కిట్లు( ఎంజీజీ 295) రాగ అభ్యుదయ రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాన్ని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 1015 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 23 సంవత్సరాల వరకు వాడుకోవచ్చన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందిస్తున్నట్లు ఉన్నారు. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందిచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సాద్వి, శాస్త్రవేత్త (ప్రాంతీయ వరి పరిశోధన స్థానం, పొలస), కె. చంద్రదీపక్, వ్యవసాయ అధికారి, పీఏసీఎస్ తక్కల్లపల్లి ఛైర్మన్ తొట్ల చంద్ర శేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు కారుణ్య కుమార్, మంజుల, ఈ శ్రీనివాస్, కే శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

### పత్రాలు అందజేసిన

## ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కలంజ్యోతి, ఇల్లంతకుంట** : నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ జంగంరెడ్డి పల్లెలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తూ భూమి పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలను కొనసాగించి తీరుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీల మాదిరిగా శుష్క వాగ్దానాలు ఇవ్వదని, చేయగలిగిందే చెబుతుందన్నారు సొంతింటి సాకారం చేసే మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది మరువలేని గొప్ప దినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీలు ఊట్కూరి రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండే నేత హరీష్‌రావు

- ఘనంగా దౌల్తాబాద్ చౌరస్తాలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు
- హత్నూర మండల 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ పాలసీ అందజేత
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**కలంజ్యోతి, నర్సాపూర్** : నియోజకవర్గంలోని హత్నూర మండల దౌల్తాబాద్ చౌరస్తాలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేకు కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు హరీష్ రావు, సామాన్యులతో అనునిత్యం ప్రజల వెంట ఉండే నాయకుడు, ఉద్యమ సమయంలో పార్టీ అధినేత కేసీఆర్ కి కుడి భుజంగా ఉంటూ తెలంగాణ ఉద్యమ సమయంలో నుంచి నేటి వరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ అన్ని తానై పలు కార్యక్రమాలను విజయవంతం చేసేటువంటి నాయకుడు హరీష్ రావు అని అన్నారు. ఈ జన్మదినం సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్టీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు ఆధ్వర్యంలో సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా హత్నూర మండల బీఆర్ఎ పార్టీ 100 మంది కార్యకర్తలకు ఒక్కొక్కరికి రూ.7.50లక్షల ఇన్సూరెన్స్ పాలసీలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన కొండగట్టు

కలంజ్యోతి , మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీతో సందడిగా మారింది. వేసవి సెలవులు ముగుస్తుండడంతో వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలిరావడంతో క్యూలైన్లు ప్రాంగణము కళ్యాణకట్ట పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయము స్వామివారికి అభిషేకం,పూజలు నిర్వహించిన అనంతరం మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. పలువురు భక్తులు తామెత్తు బంగారం ( బెల్లం ) స్వామివారికి సమర్పించి తీర్చుకున్నారు . సుమారు 30 వేల మందికి పైగా స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# షార్ట్ సర్క్యూట్ తో రూ.8లక్షల ఆస్తి నష్టం

## అగ్నికి ఆహుతైన మెకానికల్ సర్వీస్ సెంటర్

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** హనుమకొండ ప్రధాన రోడ్డుకు సమీపంలోని ముల్కనూర్ గ్రామంలో గల ఓ మెకానికల్ సర్వీస్ సెంటర్‌లో సోమవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ ఘటనలో దాదాపు రూ.8లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు శ్రీరామోజు అనిల్ తెలిపాడు. అప్పుచేసి బైక్, కార్ సర్వీసింగ్ కోసం సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నానని, ఈ వ్యవస్థతోనే కుటుంబాన్ని పోషిస్తున్నానని అనిల్ ఆవేదన వ్యక్తం చేశాడు. షార్ట్ సర్క్యూట్ కారణంగా కంప్రెసర్ మిషన్, త్రీ ప్రెస్, వాకింగ్ క్లీనర్, బ్లోయర్లు, ఇతర రిపేరింగ్ ఉపకరణాలు సహా ఇటీవల కొనుగోలు చేసిన స్పేర్ పార్ట్స్ అన్నీ అగ్నికి ఆహుతైనట్లు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు మంటలను అదుపులోకి తీసుకు వచ్చినప్పటికీ అప్పటికే అధికంగా నష్టం సంభవించిందని అనిల్ వాపోయాడు. దుకాణం మొత్తం దగ్ధమై జీవనాధారం కోల్పోయిన తరుణంలో ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





## అలాంటి పాత్రలు చేస్తే తప్పేంటి

సినిమాల్లో గ్లామరస్ గా నటిస్తే తప్పేంటని మలయాళ నటి మాళవిక మీనన్ ప్రశ్నిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోలు షేర్ చేస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తున్న మాళవిక.. తనపై నెగెటివ్ ప్రచారం చేసే వారిని పట్టించుకోనని చెప్పింది. ఎక్స్ పోజింగ్ విషయంలో చాలామంది హీరోయిన్లు ఉదారంగా ఉంటున్నారని తెలిపింది. తాను ఒక్కదాన్నే గ్లామర్ గా నటించడంలేదని, మిగతా హీరోయిన్లు కూడా బాడీ షో చేస్తున్నారని గుర్తుచేసింది.  తమిళ, మలయాళ భాషల్లో చిత్రాలతో బిజీగా ఉన్న మాళవిక కోలీవుడ్‌లోనూ అవకాశాలు అందిపుచ్చుకుంటోంది. తెలుగులో 'అమ్మాయిలు అంతే అదో టైపు', 'వందనం' వంటి చిత్రాల్లో నటించినా పెద్దగా ఫేమ్ రాలేదు.దాంతో ఓవైపు తెలుగు ఇండస్ట్రీలో అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే మలయాళ ఇండస్ట్రీపై మాళవిక ఫోకస్ పెట్టింది. తన ఇన్ స్టాలో మాళవిక షేర్ చేస్తున్న ఫొటోలు వైరల్ గా మారుతున్నాయి. ఈ ఫొటోలు చూసి నెటిజన్లు నటిపై ఫైర్ అవుతున్నారు. అవకాశాల కోసమే ఇలా ఎక్స్ పోజ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేస్తోందని కామెంట్లు పెడుతున్నారు. ఈ కామెంట్లపై మాళవిక తాజా ఇంటర్వ్యూలో స్పందించింది. 'అవకాశాల కోసమే ఫొటోలు షేర్ చేయడం లేదు. అయినా గ్లామర్‌గా నటించడంలో తప్పేముంది. నా గురించి ఉన్నవీ లేనివీ ప్రచారం చేసే వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం నాకు లేదు. నాలాగే చాలామంది హీరోయిన్లు గ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు" అని తెలిపింది.